# హింస

## మొక్కపాటి సుమతి

ఏ ఏడూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు. పైగా గుండెకోతలా కరెంటు కోత. అందుకు నిరసనగా రాజయ్య నాయకత్వంలో రైతులంతా 'రాస్తారోకో' చేస్తున్నారు. పందలు వేలు పోలీసులు రైతులపై లాఠీలు ఝుళిపించారు. తుపాకి మడమలతో బాదారు, పొడిచారు: అన్నం పెట్టే రైతన్నలపై నానా రకాల హింస ప్రయోగించారు. పోలీసుల దెబ్బలకు రాజయ్య బాగా దెబ్బతిన్నాడు. రెండు రోజులపాటు ఆస్పత్రిలో వుండి మూడవ రోజు ఊరు చేరాడు. కూలి నాలి జనమంతా రాజయ్యని చూసి వస్తున్నారు.

'ఈ మట్టితో కష్టించి ఈ మట్టితో జీవిస్తున్నాం మనం. మన రెక్కలు ముక్కలు చేసుకొని ప్రపంచానికి అన్నం పెడుతున్నాం.రాజకీయ నాయకులు ఏసీ గదుల్లో ఇరవై నాలుగు గంటలూ వుండే కరెంటు మన పంట భూముల్లో మాత్రం కట్. అదేమని అడిగినందుకే లాఠీలు, తూటాలతో హింస పెడ్తున్నారు. ఈ హింసను ఎదిరించాలి. రైతులు, కూలీలు, ఆడ, మగ అందరూ ఏకమై ఎదిరించాలి. మన బతుకులు బాగుపడాలంటే ఆడవాళ్ళు కూడా ఈ పోరాటంలో పాల్గొనాల్సిందే' అంటూ కూలి ప్రజలను సమాయత్తం చేస్తున్నాడు రాజయ్య.

కాళమ్మ ఆ గుంపులోంచి తోసుకుంటూ ముందుకొచ్చింది– అయ్యా! నా మొగుడు నన్ను యింస పెడుతున్నాడని నీ దగ్గర మొరపెట్టుకుంటే "సర్దుకుపోవాలి కాళమ్మా!" అన్నావే!? మొగోళ్ళు జేసే యింసకు అలవాటుపడి సర్దుకుపోతున్న ఆడోళ్ళం ఇప్పుడు 'యింసను ఎదిరిద్దాం' రమ్మంటే మేమేం చేయగలం రాజయ్య బాబూ! పోలీసోడు కాకుంటే నిన్ను ఇంకెవుడు కొండతాడు చెప్పు! సర్దుకుపో బాబయ్యా అని సెలవీగలం అంతే!!...

... మా ఆడోళ్ళమీద మీ మొగోళ్ళు జేసే యింస గురించి ఇప్పుడన్నా తలకాయ పెట్టండి రాజయ్య బాబూ!' అంటూ కాళమ్మ చేతులు జోడించి మాట్లాడే సరికి అక్కడున్న ఆడోళ్ళంతా కాళమ్మకు వత్తాసుగా రణగొణ రణగొణ రణగొణ చేసి రాజయ్య బుర్ర కాస్తంత వేడెక్కించారు.

చచ్చానో బాబో... య్...!!!

పొలికేక పెడుతూ రాజయ్య గుమ్మం ముందు కూలబడింది కాళమ్మ.

ఏమైంది కాళమ్మా? ఏమైంది? అంటూ రాజయ్య దంపతులు ఆదరాబాదరా బయటికి వచ్చారు.

కాళమ్మకి దుఃఖం, కసి, వేదన, ఓ ప్రశ్న అన్నీ కలసికట్టుగా కమ్ముకొచ్చి ఏడుస్తూనే తిడుతోంది మొగుణ్ణి.

కూరలో ఉప్పు కొంచెం ఎక్కువైందని మొగుడు ఆమెను గొడ్డును బాదినట్లు బాదాడు. కాళమ్మ ఒంటినిండా వాతలు, కదుములు.

ఆ మొగుడు మట్టిలో కలువ!
వాడి బూడిద బుంగల కెత్త!
నా మట్టెలు గాజులు కోనేట్లో కలప!
నాకు మొగుడూ వద్దు, మొద్దులూ వద్దయ్యో!
రెక్కలు నమ్ముకొని బతుకుతానయ్యో!
నీ పావిట్లో నాలుగు గింజలు ఉడకేసుకుంటా నయ్యో! నాకీ సాయం చెయ్యండి బాబయ్యా!

అంటూ రాజయ్యని ప్రాధేయపడింది కాళమ్మ.

దానిదేముందిలే కాళమ్మా! మా కొట్టంలో ఉండొద్దని కాదు గానీ... మొగుడూ పెళ్ళాలన్నాక ఏవో వస్తుంటయ్ పోతుంటయ్! అంత మాత్రానా కొంప కూలగొట్టుకుంటావా?... కొట్టింది నీ మొగుడే గదా! వాడు గాక నిన్ను ఇంకెవడు కొడతాడు చెప్పు?!

మొగుడూ పెళ్ళాలన్నాక సర్దుకుపోవలసిందే కాళమ్మా! పదు నేను వచ్చి దిగబెడతాను. ఈ పాటికి రుద్రయ్య కోపం తగ్గిపోయి వుంటుందిలే! అంటూ కాళమ్మను ఇంటికి సాగనంపాడు పెద్ద మనిషి రాజయ్య.

** ** **

## ఈ వారం సిల్లీ క్వశ్చన్స్

*భర్త – భార్య

– ఆర్.కె.ఆర్. మొగల్తూరు

భరించు'వాళ్ళు'



*పరీక్ష అంటే

– ఎస్.మంగతాయారు అగవంపూడి.

పుస్తకం చూసి రాసేది.

*మా అక్కమొగుడు నన్ను ప్రేమిస్తే

– వై.విజయ, నగరం

'ఆ ఒక్కటీ అడక్కు' అంటా.

*శోభనం రాత్రుళ్ళే ఎందుకు చేస్తారు?

– వై.మధుసూదన్, మెదక్

పగలైతే 'లైటార్పడం' తంతు ఉండదు కనుక

*లవ్‌లెటర్‌కు, 'లీవ్'లెటర్‌కు తేడా ఏమిటి?

– జి.భాస్కర్‌రావు, విజయవాడ

పడితే 'లవ్', చెడితే 'లీవ్'.




## రూ. 2,50,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| 11 | 16 | 9 |
| 10 | 12 | 14 |
| 15 | 8 | 13 |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా
మోటార్ సైకిల్ (లేదా)
చేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

కన్సోలేషన్ బహుమతులు:

మ్యూచువల్ బెనిఫిట్ పథకము క్రింద కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై ఉదాహరణలోవలె ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై 9 గడులను రూపొందించండి. నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 27 వచ్చేలా 5 నుండి 13 వరకుగల అంకెలను వాడండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

MUSIC BANCK (A.W )
POST BOX No: 9321, DELHI-110031